సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు
## RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 186, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం, 21-12-2023
9440662699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015




ప్రతి రంగంలో అభివృద్ధి చేపట్టారు, ఇంకా చేయాలన్న తపన, దానికి తగ్గ అవిరళ కృషి అయినప్పటికీ ఇంకా మరింత సాధించాలని ఆకాంక్ష... ఇవన్నీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి పాలన, దార్శనికతకు దర్పణం పడుతున్నాయి. నిత్యం ప్రజలకు మంచి చేయాలన్న నాయకుడా హృదయపూర్వక శుభాకాంక్షలు.

విద్య, వైద్యం, వ్యవసాయంతో పాటు, బడుగు, బలహీన వర్గాల వారికి భరోసాగా నిలవటం, ఈ మధ్యకాలంలో ఆరోగ్యశ్రీకి మరింత జీవం పోసి రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం, ఏళ్ళ తరబడి ఉన్న ఉద్దానం సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం, ఆటలకు అందలం వేయడం, వరద జలాలు ఒడిసి పట్టి రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే సంకల్పంతో అవుకు రెండో టన్నెల్ ప్రారంభం, వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదితోఫా... ఒకటా, రెండా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమాభివృద్ధి పనులు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్న ఓ ధీరుడా మరొక్కసారి మీకు పుట్టినరోజు శుభాకాంక్షలు.



**వెంకట్ ఎస్. మేడపాటి**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ప్రవాసాంధ్రుల వ్యవహారాలు, సేవలు మరియు పెట్టుబడులు & ప్రెసిడెంట్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ

సాగర్ బోర్ వెల్స్
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 186, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం, 21-12-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

# గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్ చెప్పింది ప్రభుత్వం. ఇప్పటికే గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల చేసిన సర్కారు.. తాజాగా శుక్రవారం గ్రూప్–1 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్రంలోని 81 గ్రూప్ 1 పోస్టులను భర్తీ చేయనుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్.

జనవరి 1 నుంచి జనవరి 21 వరకు గ్రూప్ 1 పోస్టుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చు. మార్చి 17న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. గ్రూప్–1 నోటిపికేషన్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని ఏపీపీఎస్సీ అధికారులు తెలిపారు.

గ్రూప్–81 పోస్టుల్లో ఏపీ సివిల్(ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్) డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ 18, డీఎస్పీ సివిల్ 26, రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ 6, కో–ఆపరేటివ్ సర్వీసెస్‌లో రిజిస్ట్రార్ పోస్టులు 5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ II, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.

**ఇప్పటికే గ్రూప్–2 నోటిఫికేషన్ విడుదల**

ఆంధ్రప్రదేశ్ గ్రూప్ –2 నోటిఫికేషన్‌ను గురువారం (డిసెంబర్ 7) ఏపీపీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 897 గ్రూప్ –2 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో ఎగ్జిక్యూటివ్ పోస్టులు–331 ఉండగా, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు– 566 వరకు ఉన్నాయి.

ఫిబ్రవరి 25 ప్రిలిమనరీ రాత పరీక్ష ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తులు డిసెంబర్ 21 నుంచి ప్రారంభం అవుతాయి. 2024 జనవరి 10 వరకు ధరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. ఇప్పటికే గ్రూప్ 2 సిలబస్ ప్రకటించిన కమిషన్ తాజాగా పోస్టుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

# విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ర్యాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధం

- **విలేజ్ హెల్త్ క్లినిక్ లలో ర్యాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధం చేయాలి:వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు**
- **శబరిమలై యాత్రకు వెళ్లే భక్తులు తగినంత ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
- **ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించినా దగ్గరలోని విలేజ్ హెల్త్ క్లినిక్ లో పరీక్షలు చేయించుకోవాలి**
- **రానున్న పండుగ సీజన్లలో ప్రజల రద్దీ పెరగనున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి**
- **కోవిడ్ కొత్త వేరియంట్ సన్నద్ధతపై హెచ్వోడీలతో కృష్ణ బాబు ఉన్నత స్థాయి సమీక్ష**

**రాజధాని వార్తలు, అమరావతి:** కేరళ, తదితర రాష్ట్రాలలో తాజాగా కోవిడ్ కేసులు వెలుగు చూసిన నేపథ్యంలో రాష్ట్రంలో పరిస్థితిని ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి క్రిష్ణబాబు మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమీక్షలో పాల్గొన్న అధికారులు రాష్ట్రంలో వ్యాధి ప్రభావం స్వల్పమేనని, పొరుగు రాష్ట్రాలలో కొన్ని కేసులు నమోదయి ఆస్పత్రులలో చేరినట్లు తెలుస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన క్రిష్ణబాబు రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో ఏర్పాటు చేసిన RTPCR ల్యాబ్ లను క్రియాశీలకం చేయాలని రోజుకు కనీసం వెయ్యి పరీక్షలు నిర్వహించేలా సిద్ధం కావాలని సూచించారు. దీనితో పాటు విలేజ్ హెల్త్ క్లినిక్ లకు ర్యాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫ్లూ జ్వరం లేదా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న రోగులకు RTPCR టెస్ట్ లను తప్పనిసరి చేయాలన్నారు. దీనితో పాటు గ్లోవ్లు, మాస్క్ లు, శానిటైజర్లు వంటి రక్షణ పరికరాలను అన్ని ఆస్పత్రులలో సిద్ధంగా వుంచుకోవాలని సూచించారు.

శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన ఆక్సిజన్ సరఫరా కోసం LMO, PSA, ఆక్సిజన్ కాన్సంట్రేటర్ల వంటి వాటిని, డి టైప్ సిలిండర్లను సిద్ధంగా వుంచాలన్నారు. జ్వరం, దగ్గు వంటి ఎటువంటి స్వల్ప లక్షణాలు కన్పించినా సంబంధిత వ్యక్తులు స్వీయ ఏకాంతాన్ని (self isolation)ను పాటించాలని, సంబంధిత లక్షణాలు పూర్తిగా తగ్గేవరకూ ఒంటరి జీవితాన్ని గడపాలని సూచించారు. దీనితో పాటు రానున్న పండుగ సీజన్లలో అన్ని ప్రాంతాలలో ప్రజల రద్దీ పెరుగనున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని సూచించారు.

శబరిమలై యాత్రకు వెళ్లే భక్తులు తగినంత ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, వారిలో ఎటువంటి వ్యాధి లక్షణాలు కన్పించినా వారు తక్షణం దగ్గరలోని విలేజ్ క్లనిక్ లో పరీక్షలు చేయించుకుని ఆరోగ్య పరిస్థితిని నిర్ధారించుకోవాలని సూచించారు. అయితే ప్రస్తుతం ఏ విధంగానూ ఆందోళన చెందాల్సిన పరిస్థితి లేదని, తాము ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు వీలుగా నిరంతరం అప్రమత్తతతో వ్యవహరిస్తున్నామని, ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు ఓ టీవీ ఛానెల్ తో ఎం.టి.కృష్ణబాబు
మన రాష్ట్రంలో కోవిడ్ కేసులు తాజాగా ఇప్పటి వరకూ ఒక్కటి కూడా నమోదు కాలేదని, అయితే కేరళ వంటి రాష్ట్రాలలో కేసులు వెలుగు చూస్తున్న నేపథ్యంలో మనం అత్యంత జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు చెప్పారు. మంగళవారం ఆయన ఒక టీవీ ఛానల్ ప్రతినిధితో మాట్లాడుతూ ఇప్పటి వరకూ మన రాష్ట్రంలో ఎటువంటి కేసులూ నమోదు కాలేదని, అందువల్ల భయపడాల్సిన అవసరం లేదని, కానీ జాగ్రత్తగా వుండాల్సిన అవసరం వుందని అన్నారు. వ్యాధి వ్యాప్తి నిరోధానికి అవసరమైన సామాజిక దూరం పాటించటం, మాస్కుల వినియోగాన్ని పెంచటం వంటి చర్యలు తీసుకోవాల్సిందిగా తాము ప్రజలకు సూచిస్తున్నామన్నారు.

శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారు, వారికి సహాయకులుగా వచ్చిన వారిని తమ సిబ్బంది నిశితంగా గమనిస్తున్నారని, వారికి వ్యాధి లక్షణాలు కన్పిస్తే అవసరమైన వైద్య చికిత్స అందించేందుకు సిద్ధంగా వున్నారన్నారు. ఎవరైనా వ్యక్తులు కూడా తమలో వ్యాధి లక్షణాలు గుర్తిస్తే స్వీయ ఏకాంతాన్ని self isolation ను అనుసరిస్తే అందరికీ మేలు చేసిన వారవుతారని ఆయన సూచించారు.

గ్రామ సచివాలయ స్థాయిలో వున్న విలేజ్ క్లినిక్ లు అన్నింటికీ యాంటిజెన్ టెస్ట్ కిట్లు ఇప్పటికే అందచేశామని ఆయన చెప్పారు. అక్కడ ఏదైనా పాజిటివ్ గా నిర్ధారణ అయితే దానిని ఆర్టీపీసీఆర్ టెస్ట్ కు పంపటానికి వీలుగా రాష్ట్రంలోని 11 వైద్య కళాశాలల్లో టెస్ట్ లకు అవసరమైన సౌకర్యాలను సిద్ధంగా వుంచామని చెప్పారు. అక్కడ కూడా పాజిటివ్ నిర్ధారణ అయితే విజయవాడలో జినోమ్ సీక్వెన్సింగ్ కు పంపి వేరియంట్ ను గుర్తించి దాని వ్యాప్తి నిరోధానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అయితే కేరళ, తమిళనాడు తరహాలో మన

రాష్ట్రంలో ఇప్పటి వరకూ ఇటువంటి సమస్య తలెత్తలేదని, అయితే మనం ముందు జాగ్రత్త పాటించటం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. బయటకు వెళ్లే సమయంలో మాస్క్ లు ధరించటం, సామాజిక దూరం పాటించటం, పరిశుభ్రతను పాటించటం వంటి చర్యల ద్వారా వ్యాధి వ్యాప్తిని నివారించవచ్చని ఆయన సూచించారు.

# ఏపీలో 17 మంది ఐఏఎస్‌ల బదిలీలు

**ఏపీలో 17 మంది ఐఏఎస్‌ల బదిలీలు, 8 మందికి పోస్టింగ్ లు**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శిక్షణ పూర్తి చేసుకున్న 8 మంది ఐఎఎస్ లకు తొలి పోస్టింగ్‌ను ఇచ్చింది. మరో 9 మంది అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.
శాప్ ఎండీగా హెచ్ఎం ధ్యానచంద్రను బదిలీ చేశారు. గ్రామవార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్‌గా టీఎస్ చేతన్ ను బదిలీ చేస్తూ ఆదేశాలు ఇచ్చారు. వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ డైరెక్టర్‌గా జే శివశ్రీనివాసును బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. తిరుపతి జిల్లా జేసీగా శుభం బన్సల్‌ను నియమించారు. గ్రామవార్డు సచివాలయశాఖ అదనపు డైరెక్టర్‌గా గీతాంజలీ శర్మను బదిలీ చేశారు. సత్యసాయి జిల్లా జేసీగా అభిషేక్ కుమార్ కు నియమించారు. అల్లూరి జిల్లా జేసీగా కొల్లాబత్తుల కార్తీక్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎంఎస్ఎంఈ కార్పోరేషన్ సీఈఓగా సేథు మాధవన్‌ను, మధ్యాహ్నభోజన ప్రత్యేక అధికారిగా ఎస్ఎస్ శోభిక ను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

శిక్షణ పూర్తి చేసుకున్న పెద్దిటి ధాత్రీ రెడ్డిని పాడేరు సబ్ కలెక్టర్ గా నియమించారు. పెనుకొండ సబ్ కలెక్టర్ గా ఆపూర్వభరత్, కొవ్వూరు సబ్ కలెక్టర్ గా అసుతోష్ శ్రీవాస్తవ, కందుకూరు సబ్ కలెక్టర్‌గా జి విద్యాధరి, తెనాలి సబ్ కలెక్టర్‌గా ప్రఖార్ జైన్, మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్ మీనా, ఆదోని సబ్ కలెక్టర్ గా శివ్ నారాయణ్ శర్మ, రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా ఎస్ ప్రశాంత్ కుమార్ నియమితులయ్యారు.

# వైజాగ్ స్టీల్ ప్రైవేటీకరణ వాయిదా..

విశాఖ స్టీల్ ప్లాంట్





**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీలో ఎన్నికల వేళ వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై భారీ ఊరట లభించింది. ఇన్నాళ్లూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రక్రియ ప్రారంభించామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది ఆగదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా దీన్ని ఏడాదిలోగా పూర్తి చేస్తామని చెబుతూ వచ్చిన కేంద్రం.. ఎన్నికల నేపథ్యంలో వైజాక్ స్టీల్ ప్రైవేటీకరణను వాయాదా వేసింది. దీంతో ఆందోళనాకారులకు తాత్కాలిక విరామం దొరికింది.

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై విస్తృత సంప్రదింపుల తర్వాతే ముందుకెళ్తామని కేంద్రం స్పష్టత ఇచ్చింది. ఉద్యోగులు, కార్మికుల ఆందోళన వల్లే ప్రైవేటీకరణ ఆలస్యమవుతోందా అని పార్లమెంటులో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయమంత్రి భగవత్ కరాడే సమాధానం ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ వ్యూహాత్మక విక్రయానికి ఇందులో భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపాకే ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానిస్తామని కూడా వెల్లడించారు. 2021 జనవరిలోనే వైజాగ్ స్టీల్ ప్లాంట్ విక్రయానికి కేంద్ర కేబినెట్ సూత్రప్రాయ అంగీకారం ఇచ్చిందని గుర్తుచేశారు.

అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు విస్తృత సంప్రదింపులు అవసరమని భావిస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి కరాడే తెలిపారు. తద్వారా సంప్రదింపుల తర్వాతే ఈ ప్రక్రియ ముందుకు తీసుకెళ్తామని ఆయన క్లారిటీ ఇచ్చారు. దీంతో ఎన్నికలు పూర్తయ్యే వరకూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్రం పక్కనబెడుతోంది.

RAJADHANIVARTALU.COM



# త్వరగా చెల్లిస్తారని...!

రైతులకు వార్షిక మొత్తం ఇంకా చెల్లించలేదని గ్రహించడం విడ్డూరంగా ఉంది. రాజధాని అమరావతి నిర్మాణానికి ఇచ్చిన భూములకు ప్రతిఫలంగా అమరావతి రైతులకు గత 8 సంవత్సరాలుగా వారి వార్షికాదాయం చెల్లించారని మీకు తెలుసు. కానీ ఈ సంవత్సరం ఇంకా చెల్లించలేదు. ప్రభుత్వం 2023 ఏప్రిల్ లేదా మే నెలల్లో చెల్లించాల్సి ఉంది. కానీ నేటికీ చెల్లించలేదు. ప్రభుత్వం వీలైనంత త్వరగా చెల్లిస్తారని ఆశిస్తున్నాను.

- ఎడిటర్, రాజధాని వార్తలు

# వ్యవసాయం, అనుబంధ రంగాలలో సహకారం కోసం..

● వ్యవసాయం, అనుబంధ రంగాలలో సహకారం కోసం.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తో భాగస్వామ్యం

**రాజధాని వార్తలు, అమరావతి:** వ్యవసాయ అనుబంధ రంగాలలో సహకారం కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా తో బాగస్వామ్యమైనదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. విజయవాడ నోవాటెల్ హెూటల్ లో మంగళవారం ఉదయం ఆంధ్ర ప్రదేశ్ " గున్వత్తా సంకల్ప్ " కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా లో చేతులు కలపడం ఎంతో సంతోషంగా ఉందని, దీనిద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలలో నాణ్యమైన ఉత్పత్తులు సాధించడానికి ఎంతగానో దోహద పడుతుందన్నారు. క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఈ వర్క్ షాప్ రైతులకు వ్యవసాయ అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

రైతులతో సహా వ్యవసాయ దాని అనుబంధ రంగాలతో సంబంధమున్న బాగస్వామ్యులందరకూ క్షేత్రస్థాయిలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తామని మంత్రి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో అనేక వినూత్నమైన పధకాలను అమలు చేయుట ద్వారా ప్రతి రైతునూ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ' నవరత్నాలు ' కార్యక్రమం క్రింద పేదలు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి అనేక పధకాలు అమలు చేయుటతో పాటు వ్యవసాయరంగంలో మంచి వ్యవసాయ పద్ధతులు రైతులు అభ్యసించడానికి తద్వారా వారి ఆదాయ స్థాయిలు మెరుగు పరచడానికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తున్నదని మంత్రి అన్నారు.

వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు సరఫరా అందిస్తున్నామని, వైఎస్ఆర్ రైతు భరోసా / పిఎం కిసాన్ పధకం క్రింద కౌలు రైతులతో సహా రైతులందరికీ సంవత్సరానికి రూ. 13,500/-లు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఉచిత పంటల భీమా పథకం, వడ్డీ లేని పంట రుణాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

వ్యవసాయరంగంపై ప్రత్యేక శ్రద్ద వహించారని, దీనిలో భాగంగా ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయ అనుబంధ రంగాలలో సేవా / పంపిణీ వ్యవస్థలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన 10,778రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రతిగ్రామం లోనూ రైతులకు ప్రభుత్వ పరంగా అన్ని సేవలు అందిస్తున్నామన్నారు. ' సీడ్ - టూ - సేల్ ' అనే కాన్సెప్ట్ లో రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరా, వ్యవసాయ నాణ్యతా పరీక్షలు, రైతు క్షేత్ర పాఠశాలలు, పొలం బడి ద్వారా రైతులకు సలహాలు అందించటం, వ్యవసాయ యంత్రాల సరఫరా, ఇ-క్రాప్ బుకింగ్, కమ్యూనిటీ హైరింగ్ సెంటర్ల ఏర్పాటు, పశుసంవర్ధక సేవలు, ఆక్వా సెక్టార్ సేవలు, బ్యాంకింగ్ సేవలు మొదలగు సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. మన రాష్ట్రంలో అమలులో ఉన్న రైతు భరోసా కేంద్రాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్నాయన్నారు. రాష్ట్రంలో రైతులకు ముందుగా పరీక్షించిన ఇన్ ఫుట్ లు మాత్రమే చేరేలా మార్కెట్ నుండి నకిలీ ఇన్ ఫుట్ లను తొలగించే లక్ష్యంతో రాష్ట్రంలో నియోజకవర్గ స్థాయిలో 147 ఇంటిగ్రేటెడ్ అగ్రి ల్యాబ్ లు, 13 జిల్లా స్థాయి ల్యాబ్ లను, 4 ప్రాంతీయ కోడింగ్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయము, హార్టీ కల్చర్ క్రింద ఉన్న ప్రతీ ఎకరం భూమి ' ఇ ' క్రాప్ ద్వారా డిజిటల్ గా నమోదు చేస్తున్నామన్నారు. హార్టీ కల్చర్ విషయానికొస్తే వివిధ రకాల పండ్లు, సుగంధ ద్రవ్యాలు, కూరగాయల పంటలు, కొబ్బరి, జీడీ, కోకో వంటి పంటలు రాష్ట్రంలో 17.90 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తూ 310.09 లక్షల మెట్రిక్ టన్నుల పంట ఉత్పత్తి చేస్తున్నామన్నారు. బొప్పాయి, టమాటో, కొబ్బరి మరియు ఆయిల్ ఫామ్ ఉత్పాదకతలో దేశంలోనే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో, అరటి, స్వీట్ ఆరంజ్, వంకాయ మరియు మిరపకాయ ఉత్పాదకతలో రాష్ట్రం 2వ స్థానంలో, మామిడి, జీడీ, ఉల్లి ఉత్పాదకతలో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచిందన్నారు. " గున్వత్తా సంకల్ప్ " కార్యక్రమం ద్వారా వ్యవసాయంలో నాణ్యమైన పర్యావరణ వ్యవస్థ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు.

ఈ సందర్భంగా క్యూసీఐ చైర్ పర్సన్ జాక్సే షా, మాట్లాడుతూ యువతను శక్తివంతం చేయడానికి గౌరవ్ కాల్ లో విక్షిత్ భారత్ కోసం సమగ్ర నాణ్యమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడంలో దోహదపడే అవకాశాన్ని అందించడానికి క్యూసీఐ ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలతో చురుకుగా సహకరిస్తుందని చెప్పారు. ఈ సహకారం సామర్థ్య పెంపు, జ్ఞాన భాగస్వామ్యంపై దృష్టి పెడుతుందన్నారు. దీర్ఘకాలికంగా నాణ్యత హామీ పద్ధతులను స్వతంత్రంగా నిర్వహించడానికి రాష్ట్ర సంస్థలు సిద్ధంగా ఉన్నాయన్నారు.

వీటితో పాటు గున్వట్ట గురుకులం వంటి క్యూసీఐ చేపట్టిన వివిధ యువజన సాధికారత కార్యక్రమాల వల్ల కూడా ఆంధ్రప్రదేశ్ యువత ప్రయోజనం పొందుతుందని జాక్సే షా అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో ఆర్ బి కె స్పెషల్ కమీషనర్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది, మార్కెటింగ్ సహకార శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి, క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా చైర్ పర్సన్ జాక్సేషా, క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ రాజేష్ మహేశ్వరీ, హార్టీ కల్చర్, సెరీకల్చర్ శాఖల కమీషనర్ ఎస్. శ్రీధర్, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమీషనర్ హరి కిరణ్, ఆంధ్ర ప్రదేశ్ సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శేఖర్ బాబు, ఆంధ్ర ప్రదేశ్ డైరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండి మరియు సహకార శాఖ కమీషనర్ బాబు. ఎ తదితరులు పాల్గొన్నారు.

ముందుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయంలో అభివృద్ధితో పాటు నాణ్యమైన ఉత్పత్తుల సాధనకు సంబంధించి క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియాతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుని ఒప్పంద పత్రాలను ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గోపాల కృష్ణ ద్వివేది క్వాలిటీ కౌన్సిల్ అఫ్ ఇండియా చైర్ పర్సన్ జాక్సేషా కు అందించారు.

Rajadhanivartalu.com
9440662699

# జగనన్న విదేశీ విద్యాదీవెన

**రాజధాని వార్తలు, అమరావతి:** పేద విద్యార్థులకు సైతం విదేశాల్లోని టాప్ యూనివర్సిటీల్లో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం కల్పిస్తూ.. మరో వైపు సివిల్ సర్వీస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి అత్యున్నత స్థాయి విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వామి కావాలన్న విద్యార్థుల కలల సాకారానికి ఆర్థిక తోడ్పాటునందిస్తూ.."

జగనన్న విదేశీ విద్యాదీవెన

జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం

విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను.. సివిల్ సర్వీసెస్ ప్రిలిమనరీ పరీక్షల్లో ఉత్తీర్ణత ఉత్తీర్ణత సా సాధించిన 95 మంది, వారిలో తిరిగి మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకంగా రూ.100.50 లక్షలను మొత్తం రూ. 42.60 కోట్లను తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో నేడు (20.12.2023) బటన్ నొక్కి వారి ఖాతాల్లో నేరుగా జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం

సివిల్ సర్వీస్ పరీక్షలో ప్రిలిమినరీ పరీక్ష పాసైన విద్యార్థులకు రూ. 1లక్ష ప్రోత్సాహకం.. మెయిన్స్ పరీక్షలో ఉత్తీర్ణులైతే అదనంగా మరో రూ. 50 వేల ప్రోత్సాహకం.." ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ వర్గాల అభ్యర్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి అవసరమైన శిక్షణతో పాటు వారు సొంతంగా ప్రిపేర్ అయ్యేందుకు ఆర్థికంగా తోడ్పాటు నందిస్తూ.. ఎలాంటి పరిమితి లేకుండా అభ్యర్థులు ప్రిలిమినరీ, మెయిన్స్ పరీక్షలు పాసైన ప్రతిసారీ నగదు ప్రోత్సాహకం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

గత ప్రభుత్వంలో సివిల్ సర్వీసెస్ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు మేలు కలిగేలా అరకొరగా పథకాన్ని అమలు చేస్తే..జగనన్న ప్రభుత్వం లంచాలకు, వివక్షకు తావు లేకుండా అర్హులైన ప్రతి అభ్యర్థికీ లబ్ధి చేకూరుస్తూ నేరుగా వారి ఖాతాల్లో జమ చేస్తోంది..

జగనన్న విదేశీ విద్యాదీవెన

కేవలం శ్రీమంతుల పిల్లలకే అందుబాటులో ఉన్న విదేశీ విద్యను పేద విద్యార్థులు సైతం అభ్యసించే వీలు కల్పిస్తూ.. %ు% వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ / టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజనీరింగ్, మెడిసిన్, లా, జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలలో టాప్-50 ర్యాంకుల్లో ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనార్టీ విద్యార్థులకు రూ.1.25కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్.. విమాన ప్రయాణం, వీసా ఖర్చులతో సహా.. దీని ద్వారా ప్రపంచంలోని టాప్ 320కి పైగా అత్యుత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువుకునేందుకు మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం..

గడిచిన 10 నెలల్లో కేవలం "జగనన్న విదేశీ విద్యాదీవెన" క్రింద 408 మంది విద్యార్థులకు అందించిన ఆర్థికసాయం మొత్తం రూ. 107.08 కోట్లు

మరిన్ని వివరాల కోసం https://jnanabhumi.ap.gov.in ను సందర్శించండి..

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్సీ మురుగుడు, వైసిపి ఇంచార్జ్ గంజి

**రాజధాని వార్తలు,** మంగళగిరి: మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని మంగళగిరి నగరంలో కూరగాయల మార్కెట్ సెంటర్ నందు నిర్మాణం జరుగుతున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు వైసీపీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గంజి చిరంజీవి కమీషనర్ నిర్మల్ కుమార్ లు మంగళవారం పరిశీలించారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని వారు అధికారులకు సూచించారు.

పాత బస్టాండ్ సెంటర్లో నిర్మాణం జరుగుతున్న చేనేత బజార్ దుకాణాల సముదాయాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇంచార్జ్ గంజ్ చిరంజీవి మాట్లాడుతూ, నేతన్నలకు, చేనేత వ్యాపారులకు ఉపయోగపడే విధంగా ఈ భవనాన్ని నిర్మించారని తెలిపారు. కొద్ది రోజుల్లో ఈ భవనాన్ని ప్రారంభించి తెనాలి రోడ్డు లో ఉన్న వ్యాపారులకు ఇక్కడ దుకాణాలను కేటాయిస్తామని పనులను త్వరగా పూర్తి చేయించి అందుబాటులోకి తెస్తామని తెలిపారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో పలు అభివృద్ధి పనుల పై అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. కార్పొరేషన్ డీఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ దెబ్బతో తమ పిల్లల భవిష్యత్తుపై హడలిపోతున్న తల్లితండ్రులు

పవన్ దెబ్బతో తమ పిల్లల భవిష్యత్తుపై హడలిపోతున్న తల్లితండ్రులు

పవన్ కళ్యాణ్ మా పిల్లలని వాడుకుని వారి జీవితాన్ని నాశనం చేశాడని జనసేనలో లో వారే తిట్టిపోస్తున్నారు. ఉదాహరణలు చూస్తే.

1) విదేశాల్లో ఉన్నత చదువులు చదివిన తన మనవడు రఘురాజుకు రాజకీయాల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, మాడుగుల సీటు ఇస్తామని ఆహ్వానించి, చివరికి తన మనవడిని కాదని గవిరెడ్డి సన్యాసినాయుడికి టికెట్ ఇచ్చి పవన్‌కల్యాణ్ తమ కుటుంబాన్ని మోసం చేశాడని ప్రశాంతంగా ఉంటున్న తమను ఇంటి నుంచి వీధికీడ్చి దగా చేశాడని మాజీ ఎమ్మెల్యే అల్లు భానుమతి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2) తన కుమార్తె ఆకుల జయ కళ్యాణి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ వాలంటీర్ గా జనసేనకు పని చేస్తుంటే పవన్ కళ్యాణ్ పిలిచి ఉద్యోగానికి వెళ్ళనక్కరలేదు నా పర్సనల్ షెడ్యూల్స్ చూడు నీకు భవిష్యత్తుకి నేను భరోసా అని చెప్పి ఇప్పుడు గాలికి వదిలేశాడని ఆవేదన వ్యక్తం చేసిన ఆమే తండ్రి ఆకుల వెంకటస్వామి.

3) పవన్ మాటల మాయలో పడి ఆయన కోసం, జనసేన పార్టీ కోసం ఎంతో కష్టపడి పనిచేశాము. పవన్‌ను నమ్ముకుంటే తమలాగే అందరినీ నట్టేట ముంచి రోడ్డున పడేస్తారు. 2017లో సివిల్స్ ప్రిపేర్ అవుతున్న తన కొడుకుని పిలిచి, సివిల్స్ వదిలేసి రా నిన్ను డీల్లీ స్థాయి లీడర్ ని చెస్తాను అని చెబితే నా బిడ్డ పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్ళాడు పవన్‌ను నమ్మి నా బిడ్డను ఆయన దగ్గరికి పంపాను. కానీ కనీసం వివరణ లేకుండా ఆయన నా బిడ్డను రోడ్డున పడేశారు. ఒక తల్లిగా చెప్తున్నా.. తల్లి తండ్రులకి ఒకటే విజ్ఞప్తి మీ బిడ్డల్ని ఆయన దగ్గరకు పంపొద్దు. అని ఆవేదన వ్యక్తం చేసిన పవన్ కళ్యాణ్ పర్సనల్ సెక్రటరీ గా పనిచేసిన సందీప్ రాయల్ తల్లి పసుపులేటి పద్మావతి. ఇవి బయట ప్రపంచానికి తెలిసిన కొన్ని ఘటనలు మాత్రమే .. పవన్ కళ్యాణ్ తన రాజకీయ స్వార్ధ ప్రయెుజనాల కొసం ఉన్నత స్థాయికి వెళ్ళాల్సిన యువత జీవితాలను నాశనం చేస్తున్నాడు. వారి తల్లి తండ్రులకి ఆవేదనని మిగులుస్తున్నాడు. ఇప్పటికైన పవన్ కళ్యాన్ అనే సినిమా యాక్టర్ మోజులో ఉన్న తమ పిల్లలని ఒక కంట కనిపెడుతూ వాళ్ల జీవితాలు నాశనం అవ్వకుండా తల్లితండ్రులు జాగ్రత్త పడకపోతే వారు నష్టపోవడం ఖాయం.

2bhk Apartments, attractive price in Mangalagiri area
Call 9440662699

## నేడు సీఎం వైఎస్ జగన్ చింతపల్లి పర్యటన

● నేడు సీఎం వైఎస్ జగన్ అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి పర్యటన

● 8వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ట్యాబ్‌లు అందజేయనున్న ముఖ్యమంత్రి, అనంతరం బహిరంగ సభ

ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి చింతపల్లి మండలం చౌడుపల్లి చేరుకుంటారు. అక్కడి నుంచి చింతపల్లి చేరుకుని గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులతో మాట్లాడిన అనంతరం ట్యాబ్‌లు అందజేయనున్నారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. కార్యక్రమం అనంతరం తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

## ఇంధన శాఖ అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ఏపీకి అత్యుత్తమ ఇంధన సామర్థ్య అవార్డు

ప్రతిష్టాత్మక నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు 2023ని దక్కించుకున్న రాష్ట్రం

సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌ను కలిసి అవార్డు వివరాలు తెలిపిన ఇంధన శాఖ ఉన్నతాధికారులు

ఇటీవల న్యూఢిల్లీలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డు అందుకున్న అధికారులు

వరసగా రెండేళ్ళలో రెండు సార్లు ఈ అవార్డును దక్కించుకుని రికార్డు సృష్టించిన ఆంధ్రప్రదేశ్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసిన ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె. విజయానంద్, ఏపీ జెన్‌కో ఎండీ కె.వి.ఎన్ చక్రధర్ బాబు,ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ (విజిలెన్స్, సెక్యూరిటీ) బి.మల్లారెడ్డి, ఏపీఎస్‌ఈసీఎం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బీఏవీపీ కుమారరెడ్డి.




# ముద్రగడ కు వైసీపీ నుంచి గ్రీన్ సిగ్నల్ ?

◆కొడుకు చల్లారావు టికెట్ పై క్లారిటీ ?

**రాజధాని వార్తలు, డెస్క్:** కాపు నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం వైసీపీలో చేరికకు రంగం సిద్ధమవుతోంది. విపక్ష నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అంటేనే మండిపడుతున్న ఆయన, త్వరలో వైసీపీ తీర్థం పుచ్చుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వైసీపీలో చేరినా ఎన్నికల్లో పోటీకి ఆయన ఆసక్తి చూపడటం లేదు. దీంతో ఆయన కుమారుడు ముద్రగడ చల్లారావుకు వైసీపీ టికెట్ కేటాయించేందుకు చర్చలు జరుగుతున్నాయి.

గతంలో కాపు రిజర్వేషన్ల కోసం జరిగిన ఉద్యమం సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వంతో అనేక ఇబ్బందులకు ముద్రగడ పద్మనాభం గురయ్యారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చినా యాక్టివ్ కాలేదు. కానీ ఇప్పుడు కొడుకు రాజకీయ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీలో చేరేందుకు ఆయన సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ ఇన్ ఛార్జ్ గా ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో పాటు పలువురు నేతలు ముద్రగడ ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు.

ఈ నేపథ్యంలో వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పు సందర్భంగా ముద్రగడ ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు. అయితే కొడుకు చల్లారావు రాజకీయ భవిష్యత్తుపై క్లారిటీ దొరికితేనే ఆయన పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఇప్పటికే గోదావరి జిల్లాల్లో వైసీపీ ఇన్ ఛార్జ్ ల మార్పుపై కాక రేగుతోంది. ఈ తరుణంలో ముద్రగడ చల్లారావును కాకినాడ ఎంపీగా లేదా పెద్దాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయించవచ్చని తెలుస్తోంది.

కాకినాడ సిట్టింగ్ ఎంపీ వంగా గీతను ఈసారి పిఠాపురం ఎమ్మెల్యేగా పోటీ చేయిస్తున్నారు. అలాగే పెద్దాపురంలో గతంలో పోటీ చేసిన తోటవాణి స్థానంలో ఈసారి ఆమె భర్త తోట నర్సింహంకు జగ్గంపేట సీటు కేటాయిస్తున్నారు.

ఈ నేపథ్యంలో పెద్దాపురం సీటులో ఎమ్మెల్యేగా లేదా కాకినాడ ఎంపీగా ముద్రగడ చల్లారావుకు టికెట్ కేటాయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే అర్ధబలం ఆధారంగా టికెట్ల కేటాయింపు ఉండే అవకాశాలు ఉన్న తరుణంలో దీనిపై రెండు రోజుల్లో క్లారిటీ వస్తుందని తెలుస్తోంది. ఆపై ముద్రగడ వైసీపీలో చేరే అవకాశం ఉంది.

## రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన ఆర్థిక మంత్రి

◆ **రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెనను ప్రారంభించిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్**

◆ **కార్యసాధకులు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి**

◆ **మూడు రాష్ట్రాల ప్రజలకు కీలకమైన వంతెన అందుబాటులోకి**

**రాజధాని వార్తలు :** ఎమ్మిగనూరు, కర్నూలు జిల్లా: మూడు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు కీలకమైన నాగలదిన్నె వంతెనను ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రారంభించారు. ఎమ్మిగనూరులోని నందవరం మండలంలో రూ.42 కోట్లతో నిర్మించిన నాగలదిన్నె వంతెన నిర్మాణం ఎమ్మిగనూరు ప్రజలకోసం చేసిన శాశ్వత అభివృద్ధిగా మిగులుతుందని మంత్రి పేర్కొన్నారు. నాగలదిన్నె బ్రిడ్జిని పూర్తి చేయడం కోసం ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పడ్డ శ్రమ, తపన మాటల్లో చెప్పలేనిదని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు. 2009లో కర్నూలు వరదల వల్ల పాత వంతెన కొట్టుకుపోయిన తరుణంలో 2011లో కొత్త వంతెనను నాటి ప్రస్తుత ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మంజూరు చేయించుకున్నారని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. అనేక కారణాల వల్ల బ్రిడ్జి నిర్మాణానికి పదేళ్ల కాలం పట్టినా ఎట్టకేలకు పట్టువదలకుండా ఎన్ని అవాంతరాలొచ్చినా అధిగమించి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన ఈ వంతెన నిర్మాణానికి ముఖ్యమంత్రిని ఎమ్మెల్యే అడగ్గానే అంగీకరించిన విషయాన్ని ఆర్థిక మంత్రి గుర్తు చేశారు. త్వరలోనే తుంగభద్ర నదికి అవతల ఉన్న రహదారిని మరింత సామర్థ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయనున్నట్లు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేశారు.

పాత వంతెనతో పోల్చితే ఎత్తు, పొడవు, సామర్థ్యవంతంగా భవిష్యత్ లో ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా నిర్మించినట్లు ఆయన తెలిపారు. వంతెనలు, రహదారులు, భవన నిర్మాణాల వంటి శాశ్వతంగా నిలిచిపోయే పనులకు సీఎం ప్రాధాన్యత ఇచ్చారన్నారు. తమ ప్రాంతానికి విచ్చేసిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కు స్థానిక ప్రజలు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, సర్పంచ్ లక్ష్మి, జిల్లా కలెక్టర్ గుమ్మళ్ల సృజన, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com
9440662699

# కల్తీమద్యం... మాదకద్రవ్యాల అమ్మకాలే రాష్ట్రంలో

## ఆరోగ్య విపత్తుకు మూలకారణం

◆ **జగన్ రెడ్డి ధనదాహంలో భాగంగా సాగిస్తున్న కల్తీమద్యం... మాదకద్రవ్యాల అమ్మకాలే రాష్ట్రంలో ఆరోగ్య విపత్తుకు మూలకారణం**

◆ **'జగనన్న ఆరోగ్య సురక్ష'... 'ఆరోగ్యశ్రీ' పేరుతో జగన్ కొత్త నాటకాలు మొదలెట్టాడు.**

◆ **జగన్ రెడ్డి కల్తీ మద్యంతో అతని 57 నెలల పాలనలో 30లక్షల మంది అనారోగ్యంతో ఆసుపత్రుల పాలైతే...30 వేల పేదల ప్రాణాలు గాల్లో కలిశాయి.**

◆ **జగన్ రెడ్డికి ఏమాత్రం పేదల ఆరోగ్యం కాపాడాలనే చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే రాష్ట్రంలో కల్తీమద్యం అమ్మకాలు నిలిపివేయాలి.**

◆ **గంజాయి.. ఇతర మాదకద్రవ్యాలను కట్టడిచేయాలి.. ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన రూ.1000 కోట్లు వెంటనే చెల్లించాలి.**

◆ **మందులు.. వైద్య పరికరాలు..అంబులెన్సుల కొనుగోళ్లలో కుంభకోణాలకు పాల్పడిన సొంతపార్టీ వారిని కఠినంగా శిక్షించాలి.**

◆ **పేదల ఆరోగ్యాన్ని ఉద్ధరించి ఉంటే నీతిఅయోగ్ ర్యాంకింగ్స్ లో వైద్య ఆరోగ్య ప్రమాణాల్లో టీడీపీ హాయాంలో 4వ స్థానంలో ఉన్న రాష్ట్రం, తన హాయాంలో 10వ స్థానానికి ఎందుకు పడిపోయిందో జగన్ రెడ్డి చెప్పాలి**

◆ **గురజాల మాల్యాద్రి (టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి)**

రాష్ట్రంలో తాండవిస్తున్న ఆరోగ్య విపత్తుని కప్పిపుచ్చడానికే జగన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' 'ఆరోగ్యశ్రీ' పేరుతో ప్రజల్ని మోసగిస్తున్నాడని, 57 నెలల వైసీపీ పాలనలో పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన 35లక్షల మంది జగన్ రెడ్డి అమ్మిస్తున్న కల్తీమద్యంతో ఆసుపత్రుల పాలయ్యారని, తమ ఆరోగ్యాలు కాపాడుకోవడానికి ఆస్తులు అమ్ముకునే దుస్థితి కి వచ్చారని, ఆ మాత్రం స్తోమత లేక 30వేల మంది ప్రాణాలు కోల్పోయారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి ఆవేదన వ్యక్తం చేశారు.

"జగన్ రెడ్డి తన ధనదాహంతో కల్తీ మద్యం అమ్మిస్తూ లక్షలాది ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాడు. రూ.2లక్షల కోట్ల విలువైన నాసిరకం మద్యాన్ని జగన్ రెడ్డి ఈ నాలుగున్నరేళ్లలో అమ్మించాడు. ఈ మొత్తంలో లక్షకోట్ల సొమ్ము జగన్ రెడ్డి... వైసీపీ మద్యం మాఫియాకు చేరింది. రూ.2లక్షలకోట్ల విలువైన మద్యాన్ని పేదలతో తాగించి, 30వేల మంది ప్రాణాలు తీసి, 30లక్షల మందిని అనారోగ్యం పాలుచేసిన ఘనత జగన్ రెడ్డిదే. పేదల కష్టార్జితం వారి భార్యాపిల్లలు తినాలి. కానీ ఆ సొమ్మును జగన్ రెడ్డి కల్తీమద్యం అమ్మకాల ద్వారా తన ఖజానా కు చేర్చుకున్నాడు. జగన్ రెడ్డి అమ్ముతున్న కల్తీమద్యంతో పేదలు తమ పిల్లల కు నాణ్యమైన పౌష్టికాహారం కూడా అందించలేకపోవడంతో చిన్నారుల మరణా లు కూడా పెరిగాయి.

రాష్ట్రంలో వైద్యప్రమాణాలు ఎలా ఉన్నాయో తెలియచేస్తూ నీతి అయోగ్ వెల్లడించి న ర్యాంకింగ్స్ సమాచారం చూస్తే జగన్ రెడ్డి పాలనలో ప్రజారోగ్యం ఎంత అథమంగా ఉందో అర్థమవుతుంది.

ఆరోగ్య ప్రమాణాల్లో చంద్రబాబు హయాంలో దేశంలో 4 వస్థానంలో ఉన్న రాష్ట్రం.. జగన్ రెడ్డి జమానాలో 10వ స్థానానికి దిగజారింది

చంద్రబాబు హాయాంలో 20167-18 మధ్య ఆరోగ్య ప్రమాణాల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 4వ స్థానంలో ఉంటే, నేడు జగన్ రెడ్డి పాలనలో 4వ స్థానం నుంచి 10వ స్థానానికి రాష్ట్రం దిగజారింది.

ప్రజల ఆరోగ్యాన్ని ఉద్ధరించానంటూ జగన్ రెడ్డి వందలకోట్ల ప్రజలసొమ్ముతో తన అవినీతి పత్రిక సాక్షిలో దుష్ప్రచారం చేసుకుంటున్నాడు తప్ప వాస్తవంలో జరిగిం ది.. జరుగుతోంది అందుకు పూర్తి విరుద్ధం. జగన్ నిజంగా వైద్య ఆరోగ్య రంగాన్ని ఉద్ధరించి, ప్రజల ఆరోగ్య ప్రమాణాలు పెంచితే నీతిఅయోగ్ ర్యాంకింగ్స్ లో రాష్ట్రం ఎందుకు 10వస్థానానికి దిగజారిందో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. తన సాక్షి పత్రికలో తప్పుడు సమాచారంతో ప్రకటనలు ఇచ్చినంత మాత్రాన ప్రజల ఆరోగ్యం బాగుపడుతుందని జగన్ అనుకుంటే అంతకు మించిన నయవంచన మరోటి ఉండదు.

ఆరోగ్య శ్రీ ఆసుపత్రులకు ఉన్న బకాయిల సంగతేమిటి జగన్?

ఆరోగ్య శ్రీ వైద్యసేవలకు సంబంధించి ప్రభుత్వం నుంచి తమకు రూ.1000కోట్లు రావాల్సి ఉందని.. బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జగన్ ప్రభుత్వానికి అనేకమార్లు లేఖలు రాసింది నిజం కాదా? ఆరోగ్య శ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించలాల్సిన బకాయిలు చెల్లించకుండా పేదలకు ఎలా నాణ్యమై న వైద్యం అందుతుందో.. ఎంతకాలం తప్పుడు సమాచారంతో ప్రజల్ని మోసగిస్తా డో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి. పేదలపై తనకే గొప్ప ప్రేమ ఉన్నట్టు.. 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేరుతో జగన్ రెడ్డి పేదల్ని మోసగిస్తున్నాడు.

జగన్ రెడ్డి అసమర్థతతో కరోనా సమయంలో 50వేల ప్రాణాలు పోయాయి

సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) కింద చంద్రబాబు నాయుడు తన హాయాంలో రూ.1500కోట్లు ఖర్చుపెడితే, జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రూ.500 కోట్లు కూడా ఖర్చుపెట్టలేదు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులు రూ.500 కోట్లు కూడా దారిమళ్లించాడు. కరోనా సమయంలో ఆక్సిజన్ కూడా అందుబాటులో ఉంచలేని జగన్ రెడ్డి అసమర్థతతో దాదాపు 50వేల మంది చనిపోయారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కరోనా సమయంలో జగన్ రెడ్డి రాష్ట్రంలో వైద్య ప్రమాణాలను దారుణంగా దిగజార్చాడు. ఆఖరికి మాస్కులు అడిగాడన్న అక్కసుతో దళిత వైద్యుడైన సుధాకర్ ని దారుణంగా హింసించి, అతని ప్రాణాలు పోవడానికి కారకుడయ్యాడు.

జగన్ రెడ్డి ధనదాహంతో సాగిస్తున్న మాదకద్రవ్యాల అమ్మకాలతో దాదాపు 1750 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారు

రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగుతున్న కల్తీ మద్యం అమ్మకాలు చాలవన్నట్టు జగన్ రెడ్డి తన ధనదాహం కోసం ఏకంగా మాదకద్రవ్యాలను సొంతపార్టీవారితోనే అమ్మి స్తూ యువత భవిష్యత్ ను సర్వనాశనం చేస్తున్నాడు. వైసీపీనేత.. నెల్లూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ కుమారుడే హైదరాబాద్ లో డ్రగ్స్ తో పట్టుబడ్డాడు. కాకినాడ ఎమ్మెల్యేకి చెందిన మనుషులు గుజరాత్ నుంచి విజయవాడ అడ్రస్ తో రూ.21వేలకోట్ల విలువైన డ్రగ్స్ తరలిస్తూ పట్టుబడ్డారు. ఇలా రాష్ట్రంతో పాటు.. దేశంలో ఎక్కడ మాదకద్రవ్యాలు, గంజాయి దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉన్న ఘటనలు కోకొల్లలు. జగన్ రెడ్డి యువతను మాదక ద్రవ్యాలకు బానిసల్ని చేయడం వల్ల.. నిరుద్యోగ సమస్యలు తట్టుకోలేక రాష్ట్రంలో దాదాపు 1750 మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని రక్షించడం అంటే ఇదేనా అని జగన్ రెడ్డిని ప్రశ్నిస్తున్నాం. ఈ విధంగా తన వైఫల్యాలు.. అసమర్థత.. ధనదాహంతో రాష్ట్రంలో నెలకొన్న ఆరోగ్యవిపత్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే జగన్ రెడ్డి 'జగనన్న ఆరోగ్య సురక్ష' అనే పేరుతో కొత్త జగన్నాటకం మొదలెట్టాడు.

చంద్రబాబు 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటుచేస్తే.. జగన్ రెడ్డి 5 మాత్రమే తీసుకొచ్చాడు

వైద్యకళాశాలల ఏర్పాటుపై కూడా జగన్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నాడు. చంద్రబాబునాయుడు తన హాయాంలో రాష్ట్రంలో 22 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే.. జగన్ రెడ్డి 57నెలల పాలనలో కేవలం 5 మాత్రమే స్థాపించాడు. 5మెడికల్ కాలేజీల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు దక్కాల్సిన సీట్లను కూడా బహిరంగ మార్కెట్లో అమ్మకానికి పెట్టాడు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో చంద్రబాబు నాయుడు చేసినదానితో పోలిస్తే జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో చేసింది ఆవగింజం త మాత్రమే. విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్చి.. తన తండ్రి పేరు పెట్టాడు.


పేదల ఆరోగ్యం.. వారి ప్రాణాలు కాపాడాలనే చిత్తశుద్ధి జగన్ రెడ్డికి ఏమాత్రం ఉన్నా తక్షణమే కల్తీమద్యం.. మాదకద్రవ్యాలు రాష్ట్రంలో లేకుండా చేయాలి. ఆరోగ్య శ్రీ ఆసుపత్రుల బకాయిలు రూ.1000 కోట్లు వెంటనే చెల్లించాలి

జగన్ రెడ్డికి నిజంగా ప్రజలపై ప్రేమే ఉంటే.. మరీ ముఖ్యంగా పేదల్ని కాపాడాలని ఉంటే తక్షణమే రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్మకాల్ని కట్టడిచేయాలి. అదే విధంగా

మాదకద్రవ్యాలు..గంజాయిని రాష్ట్రంలో లేకుండా చూడాలి. పేదల ఆరోగ్యం కాపాడాలనే చిత్త శుద్ధి జగన్ రెడ్డికి ఏమాత్రం ఉన్నా ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు చెల్లించాల్సిన రూ.1000 కోట్లు తక్షణమే చెల్లించాలి. మెడిసిన్స్ కుంభకోణానికి పాల్పడుతున్నవారు.. ఆరోగ్యశ్రీలో కుంభకోణానికి పాల్పడిన వారితో పాటు.. 108, 104 అంబులెన్సుల కొనుగోళ్లలో అవకతవకలకు పాల్పడిన వారిపై వెంటనే కఠినచర్యలు తీసుకోవాలి. పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు చేయాల్సింది చేయకుండా, పళ్లెంలో పాయసం పోసి కొంగముందు ఉంచినట్టు ఉపయోగంలేని చర్యలతో.. ఉత్తుత్తిమాటలతో ప్రజారోగ్యం బాగుపడ దనే వాస్తవాన్ని జగన్ రెడ్డి గుర్తించాలి. ప్రచారపిచ్చి.. అక్రమార్జన కోసం ప్రజల ఆరోగ్యాన్ని గాల్లో దీపంగా మార్చిన జగన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధిచెబుతారు." అని మాల్యాద్రి హెచ్చరించారు.



## డీప్‌ఫేక్ బారిన ప్రియాంకచోప్రా!



## మళ్లీ భర్త విఘ్నేశ్ శివన్ డ్కెరెక్షన్‌లో నయనతార!

# RAJADHANI CLASSIFIED Ad. Call 9440662699, www.rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యన్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's / Prayer Halls

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08 45-244266
- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada 866 691 9999
- For ads, Call rajadhanivartalu.com 9440662699









Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan